

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | మంగళవారం 07 నవంబర్ 2023 | www.navatelangana.com

వీడని ఉత్కంఠ..!

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థుల్లో పార్టీ శ్రేణుల్లో ప్రధానంగా ఆశావాహుల్లో టెన్షన్ నెలకొంది. అభ్యర్థులను ఖరారు చేయడంలో కాంగ్రెస్ అధిష్టానం కాలయాపన చేస్తుండడంతో ఆశావాహుల పాటు పార్టీ శ్రేణులు నిరాశ నెలకొంది. రెండు నెలల కిందటే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా ఇప్పటికీ ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఓమారు ప్రచారం ముగించారు. కానీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఇప్పటివరకు 9 స్థానాలు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన సూర్యాపేట తుంగతుర్తి మిర్యాలగూడ నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నది. నామినేషన్ గడువుకు ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం మిగిలి ఉంది. పదో తేదీ చివరి గడువు కావడంతో గురువారం నాటికి అభ్యర్థులను ఖరారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మూడు స్థానాల్లో తేలని అభ్యర్థితత్వం
- కసరత్తుతో కాలమెళ్లదీస్తున్న అధిష్టానం
- మిగిలింది మూడు రోజులే
- తీవ్ర నిరాశలో ఆశావహులు
- గందరగోళంలో పార్టీ శ్రేణులు



నవతెలంగాణ -మిర్యాలగూడ

2018 జరిగిన ఎన్నికలు కూడా కాంగ్రెస్ నామినేషన్‌కు చివరి రోజున అభ్యర్థిని ప్రకటించడంతో నియోజవర్గ వ్యాప్తంగా ప్రచార చేయడంలో వెనుకబడిపోయారు. దీంతో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ ఓడిపోవాల్సి వచ్చింది. ఈ ఎన్నికల్లో కూడా అభ్యర్థులను ప్రకటించడంలో కాలయాపన జరుగుతుండడంతో ఆశావహుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఇప్పటికైనా ప్రకటించకపోతే ప్రచారం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయని అధిష్టానం ముందు వాపోతున్నారు. కాంగ్రెస్ నుంచి టికెట్ దక్కని ఎా రి ని తమ పార్టీలో చేర్చుకొని టికెట్ ఇవ్వాలని బీజేపీ ప్రయత్నిస్తుంది. అందులో భాగంగానే మిర్యాలగూడ స్థానానికి టికెట్ ఖరారు చేయలేదని ప్రచారం నడుస్తుంది.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట తుంగతుర్తి మిర్యాలగూడ నియోజవర్గ స్థానానికి పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఇప్పటివరకు అధిష్టానం ప్రకటించలేదు సూర్యాపేటలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి తీవ్ర పోటీ పడుతున్నారు. నియోజకవర్గంలో వీరిద్దరికి ప్రజాబలం ఉండడంతో పాటు ఆయా సర్వేలలో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంపై అధిష్టానం తర్జనభజన పడుతుంది. తుంగతుర్తిలో తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్‌తో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు, పిడమర్తి రవి, శ్యాంసుందర్ లు తీవ్రంగా పోటీ పడుతున్నారు. వీరిలో అద్దంకి దయాకర్ మోత్కుపల్లి నర్సింహులకు

మిగతా 7లో..

సీపీఐ(ఎం) రెండో జాబితా విడుదల

- రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన
- నల్గొండ నుంచి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
- హుజూర్‌నగర్‌లో మల్లులక్ష్మి పోటీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం విడుదల చేశారు. ఇద్దరు పేర్లతో కూడిన జాబితాను ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ నుంచి పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నుంచి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పేర్లను ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో 14 మందిని ప్రకటించగా రెండో జాబితాలో ఇద్దరిని ప్రకటించారు. సీపీఐ(ఎం)16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించారు. నేడు కోదాడ నుంచి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటించనున్నారు. మునుగోడు నుంచి కూడా పోటీ చేసే ఆలోచన ఉందని అక్కడ సీపీఐ పోటీ చేస్తే ఆ పార్టీకి మద్దతిస్తామని తమ్మినేని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నుండి ఇప్పటికే ఐదుగుర్ని ఖరారు చేశారు. మరో ఒకటి రెండు స్థానాల్లో కూడా పోటీ చేసే అవకాశముంది. ఆ జాబితా కూడా త్వరలో ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.



ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

- డబ్బు, మద్యం సరఫరా, ఉచితాలపై నిఘా
- జిల్లా ఎన్నికల అధికారి అర్‌వి. కర్ణన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ అన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన వ్యయ నియంత్రణ బృందం నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఎస్ ఎచ్ అజయ్‌బదూ , రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, ఐ టి శాఖ,వాణిజ్య శాఖ, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాల యం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు

మిగతా 7లో..

ప్రజల గొంతుకైన కమ్యూనిస్టులను గెలిపించాలి

- మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి
- ధన, సేవ బలం మధ్యనే ఎన్నికలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా
- 9న నామినేషన్ దాఖలు
- విలేకర్ల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల గొంతుకైన కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని అందరివాడిగా పనిచేస్తానని చెప్పారు. ధన, సేవా బలం మధ్యనే ఎన్నికలు జరుగుతున్నాయని నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండి నిజమైన ప్రజా సేవకులకు ఓటేసి గెలిపించాలని కోరారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వాహనాలలోనే మద్యాన్ని తరలించి నిలువ చేసినట్లు ఆరోపించారు. ప్రతిరోజు కుల సంఘాలను, ఇతర సంఘాలను సమావేశాలు జరిపి దావతులిస్తూ ఎన్నికల కోడ్ ను ఉల్లంగిస్తున్నారని విమర్శించారు. కొందరు నాయకులు డబ్బును నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేసి భవిష్యత్‌ను కాపాడుకోవాలని కోరారు. నియోజకవర్గాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అందరివాడిలా అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం పని చేస్తారని చెప్పారు. నిత్యం

మిగతా 7లో..



నవతెలంగాణ
నల్లగొండ
మంగళవారం నవంబర్ 07, 2023 www.navatelangana.com



గవర్నర్ రాక కోసం ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో బుధవారం జరగనున్న మూడవ స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ తమిళసై కార్యక్రమం జరిగే ప్రాంగణాన్ని నార్కట్ పల్లి సీఐ మహేష్ గౌడ్, ఎస్సై సైదా బాబు వైస్ ఛాన్సలర్ టూ ఓఎస్‌డి అల్వాల రవికుమార్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే అతిథుల వివరాలు కార్యక్రమం జరిగే తీరును అడిగి తెలుసుకున్నారు. స్నాతకోత్సవం కు హాజరు అయ్యే విద్యార్థులు డాక్టర్ పట్టా అందుకునే వివరాలను. ఓఎస్‌డి అల్వాల రవికుమార్ పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు, పిఆర్‌ఓ మధు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీసీఎస్ఓ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వానాకాలం 2023-24 సీజన్ కు సంబంధించి నల్గొండ మండలం లో దండంపల్లి, రెడ్డి కాలనీ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లను జిల్లా పౌరసరఫలాధికారి వీ. వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రారంభించిన అన్ని కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్రంలో మొదటి స్థానంలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చేయాలని ఆదేశించారు.

'జాతీయ పార్టీలతోనే అభివృద్ధి సాధ్యం'



● ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జాతీయ పార్టీలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని దేశం కూడా ఐక్యంగా ఉంటుందని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలో ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుంచి వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అధికారం కాంగ్రెస్ దే అన్నారు. అన్ని రాష్ట్రాలలో చిన్న పార్టీలే అధికారంలోకి వస్తాయని కేసీఆర్ పేర్కొనడం సిగ్గుచేటని విమర్శించారు. జాతీయ పార్టీ అని చెప్పుకుంటూ చిన్న పార్టీలే అధికారంలోకి వస్తాయని సీఎం కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు. చిన్న పార్టీలు గెలిచి మోడీకి సపోర్ట్ చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కెసిఆర్ కు రోజులు దగ్గరపడ్డాయని, ప్రగతి భవన్ ఖాళీ చేయాల్సి వస్తుందనే ఆందోళనతో నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని అన్నారు. జాతీయ పార్టీ అని చెప్పి మహారాష్ట్రలో పనికిమాలిన నాయకులను పార్టీలో చేర్చుకున్నాడని వారిని ప్రగతి భవన్ తీసుకువచ్చి బిర్యానీలు పెట్టాడు. ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, హిమాచలప్రదేశ్లో గెలిచింది.రేపు జరగబోయే ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, మణిపూర్ తెలంగాణలో కూడా గెలుస్తుంది. ఏప్రిల్, మే నెలలో జరిగే ఎన్నికల్లో ఇండియా కూటమి జెండా ఎగరబోతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పక్కదారి పట్టించడానికి కెసిఆర్ కొత్త నాటకం ఆడుతున్నాడు. తెలంగాణ కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కింలతో పేదల బతుకులు మారుతాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి క్యాబినెట్ సమావేశంలోనే వీటన్నిటిని ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ సోమవారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తారని చెప్పారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రూరు సర్పంచ్ వలిశెట్టి స్వప్న తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ ,జనసేనకు పార్టీలకు చెందిన కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో ఉప సర్పంచ్ వట్టిపల్లి పాండు గౌడు ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త దేవేందర్ నాయక్, రుక్మారెడ్డి , సిరందాసు కృష్ణయ్య,పున్న వెంకటేశ్వర్లు, గుర్రం నిరంజన్, గెలవయ్య ,కొర్ర రాంసింగ్ నాయక్, శివయ్య, నరియా నాయక్, పాండు నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, హరిలాల్ పాల్గొన్నారు.

'యువతను కూసుకుంట్ల పట్టించుకోలేదు'

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి కృషిచేసిన టిఆర్ఎస్వి యువజన నాయకులను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈనాడు కూడా పట్టించుకోలేదని టిఆర్ఎస్వి యువజన విభాగం నాయకుడు జడిగం అమర్ అన్నారు. కూసుకుంట్ల తీరు నచ్చక సోమవారం మునుగోడు మండల కేంద్రంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. యువతను మోసం చేసిన కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్తామని అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు యువత కృషి చేయాలని సూచించారు .

అభివృద్ధి, సంక్షేమం చూసి ఆదరించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాస్కర్ రావు కోరారు. సోమవారం మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్‌కు చెందిన 400 మంది కార్మికులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింపజేసీ విధంగా కృషి చేస్తానన్నారు. ఎలక్ట్రిషియన్ల సమస్యలను పరిష్కరించడానికి సానుకూలంగా స్పందించారు. కారుగుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఆ పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు అంజయ్య, అమృత సత్యం తదితరులు పాల్గొన్నారు.

జయవీర్‌కి ఘన స్వాగతం

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఏగ్రామంలో సూచిన మహిళలు, యువత, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ కు జన నీరాజనాలు పడుతున్నారు. సోమవారం అనుముల మండలం చింతగుడెం గ్రామంలో ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్, మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డికి గ్రామ ప్రజలు పెద్దయెత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే



నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీ లుగా తీర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని గిరిజనులు కారుగుర్తుకు ఓటువేసి నోముల భగత్‌ను గెలిపించాలని మండల అధ్యక్షులు జాటావత్ రావినాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గిరిజన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల విధి విధానాల గురించి చర్చించినట్టు తెలిపారు. రాష్ట్రంలో హైదరాబాద్ నడిబొడ్డు బంజారా భవన్, అలానే హాలియాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రంలో మూడు కోట్ల రూపాయలతో బంజారా భవన్ శాంక్షన్ చేయించిన ఘనత మన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్దే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమావత్ రవి నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్, నాయకులు శివాజీ, బాలాజీ, నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్, సీనియర్ నాయకులు రమావత్ శంకర్ నాయక్, డైరెక్టర్ రాజేష్ నాయక్, మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసి శ్రీరాములు, సర్పంచులు బాణావత్ శంకర్ నాయక్, బాలవర్ధిరాజు, శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దేవరకొండలో రెండు నామినేషన్లు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ శాసనసభకు జరగనున్న ఎన్నికలలో నాలుగవ రోజు సోమవారం 2 నామినేషన్ లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా కేలవత్ వస్య నాయక్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా మూడ వత్ వెంకటేష్ నామినేషన్లు వేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటివరకు దేవరకొండ నియోజకవర్గం లో మొత్తం 6 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

మిర్యాలగూడ పోటీలో పీహెచ్‌డీ విద్యార్థి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాబోయే ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి నిట్ లో పీహెచ్డీ చదువుతున్న బొడ్డు వెంకన్న యాదవ్ పోటీ చేస్తున్నారు. ఆయన జేఎన్టీయూ హైదరాబాద్లో బీటెక్, ఎంటెక్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి ఎం ఏ సోషియాలజీ పట్టా పొందారు. మిర్యాలగూడలో 2010 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో, విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇప్పుడు భారత చైతన్య యువజన పార్టీ నుండి పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. మిర్యాలగూడ ప్రజలు చెరుకు రైతు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పట్టణంలోని 37వ వార్డుకు చెందిన నడింపల్లి సాయి తేజ ఆధ్వర్యంలో 29, 36, 37, 38, 39 వార్డులనుండి వందలాది మంది యువకులు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, బొర్ర సుధాకర్, పాటి నర్సిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యకర్తలు పార్టీని వీడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ గందరగోళంలో పడిందన్నారు.

గీత కార్మికుడు బత్తిని కృష్ణయ్యను ఆదుకోవాలి



నవతెలంగాణ-మోతె

తాటిచెట్టుపై నుండి కింద పడిన గీత కార్మికున్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎలుగూరు గోవిందు, మడ్డి అంజిబాబు డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట ఏరియాస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలపరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన బాధితుడు బత్తిని కృష్ణయ్యను పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ ఆదివారం కృష్ణయ్య తాటిచెట్టు ఎక్కుతుండగా కాళ్లకు ఉన్న గుది తెగి కింద పడడంతో కుడికాలు తెగి మర్మంగాలకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.శ్వాస కూడా ఆడడం లేదన్నారు.పరామర్శించిన వారిలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటికృష్ణ, జెర్రిపోతుల కృష్ణ, జిల్లా నాయకురాలు బోడపాట్ల జయమ్మ, మండల కార్యదర్శి బట్టిపల్లి నాగమల్లయ్య, అబ్బగాని కాశయ్య, సూర్యాపేట సొసైటీ అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, సంఘం నాయకులు శివ, సత్యం, లింగాల లింగయ్య ఉన్నారు.

దోపిడీ పాలనను అంతం చేయాలి

● జానయ్యయాదవ్ సతీమణి వట్టె రేణుక

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో జిల్లాలోనూ దోపిడీ పాలనను అంతం చేయాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్య యాదవ్ సతీమణి వట్టె రేణుక అన్నారు.సోమవారం బాలెంలలో గడప గడపను తట్టుతూ ఈ దోపిడీ పాలనను అంతం చేయాలంటే బహు జనులంతా ఏకమై రాజ్యం సాధించాలని మీ అమూల్యమైన ఓటును దోపిడీదారులకు వేయకూడదన్నారు.మన బహు జనులందరూ వేసుకుందామని మన బిడ్డ మన వట్టెజానన్నను గెలిపించి ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలెంల బీఎస్పీ నాయకులు పల్సనరేష్, వినయ్, పిల్లుట్లమనోజ్, కన్నెబోయినశివ, శివరాత్రి చిరంజీవి,గుర్రం రాజు, సమ్మక్క పాల్గొన్నారు.



బీఎస్పీ కార్యకర్తలకు బైకు యాక్సిడెంట్
హుటాహుటిన పరిగెత్తిన వట్టె రేణుక యాదవ్

బాలెంల గ్రామనికి చెందినా బీఎస్పీ కార్యకర్తలు తంతెనపల్లి జానయ్య మేకల సుధాకర్ సోమవారం సూర్యాపేటకు బైకుపై వస్తుండగా కోతులు రావడంతో బండి అదుపుతప్పి కింద పడగా జానయ్యకు తల పగిలింది.విషయం తెలుసుకున్న వట్టె రేణుక యాదవ్ వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ ఇప్పించి వారిని అధైర్య పడొద్దని ధైర్యంచెప్పారు.ఎల్లవేళలా మీకు అండదండగా నేను,జానాన్న మీకు అండగా ఉంటా మన్నారు.ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అండదండగా ఉంటామన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి ప్రజల సమస్యలపై ఇస్తున్న ఫిర్యాదులపై తీసుకుంటాను చర్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు,ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహణ,సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అక్రమరవాణా,వాహనాల తనిఖీ షయాలలో పోలీసులు శాఖ చాకచక్యంగా వ్యవహరించాలని సూచించారు.గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.సమస్యాత్మక గ్రామాలలో కేంద్రబలగాలతో కవాతు నిర్వహించి ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం,సీఐ శివశంకర్,ఎస్సైలు సైదులు, అంజిరెడ్డి పాల్గొన్నారు.



'అభివృద్ధి ప్రదాత గాదరిని గెలిపించుకుందాం'

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్‌ను రూ.200 నుండి రూ.3 వేల వరకు పెంచార న్నారు. రైతుబంధు,రైతుబీమా, దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణ మారుస్తున్నారని తెలిపారు.గ్యారంటీ పథకాలతో గ్యారంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మొద్దన్నారు.అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌ను సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలిపారు.నియోజకవర్గాన్ని గాదరి సమగ్రాభివృద్ధి చేశారని, గ్రామంలో అన్ని వసతులు కల్పించారన్నారు.నియోజకవర్గంలో సాగునీటి కొరతతో ఏడారిగా మారిన ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత గాదరికకే దక్కిందన్నారు.ఈసారి కూడా కారు గుర్తుకు ఓటేసి గాదరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



రాజకీయ అవగాహన సదస్సును జయప్రదం చేయాలి

● యాదవ విద్యావంతులకు విన్నపం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల సమయంలో మన జాతి ప్రజలను చైతన్యవంతులు చేయవలసిన బాధ్యత విద్యావంతులుగా మనపై ఉందని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున ఈ విషయంపై మాట్లాడు కోవడానికి, అవగాహన కల్పించడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా యాదవుల రాజకీయ అవగాహనా సదస్సు నిర్వహిస్తామన్నారు.ఈ నెల 10న ఉదయం 10 గంటలకు సూర్యాపేటలోని జమ్మిగడ్డ ప్రాంగణంలో ఉన్న సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తామన్నారు.సభను సుంకర బోయిన రాజుయాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు లీగల్ సెల్ వారు నిర్వహిస్తారన్నారు.

మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-మునగాల

ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని ఆకుపాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రాంరెడ్డి కోరారు.సోమవారం బరాఖత్‌గూడెం సమీపంలో గల తిరుపమ్మ దేవాలయంలో పూజలు చేసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కోసం పనిచేసే కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేసగాని.వెంకటేశ్వర్లు,గ్రామశాఖ నాయకులు కేసగాని నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ చింతల.శ్రీనివాస్,ఉపసర్పంచ్ కోరుట్ల సైదులు, గ్రామయూత్ అధ్యక్షులు వీరు, వెంకటనారాయణ, రషీద్, లక్ష్మీనారాయణ,మట్టయ్య,రుక్కయ్య,శ్రీను, వినోద్, ముత్తయ్య,మణికంఠ, నాగేశ్వర,సతీష్, రాంబాబు,నర్సింగరావు, చారి, పాల్గొన్నారు.



400గ్రాముల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని కుడకుడ మూసీ కెనాల్ వద్ద ఎస్సై విష్ణుమూర్తి సిబ్బంది సోమవారం వాహనాల తనిఖీ చేస్తుండగా 400గ్రాముల గంజాయిని పట్టుకున్నట్టు తెలిపారు.అనంతరం వివరాలను వెల్లడించారు.పట్టణంలోని కుడకుడకు చెందిన కంచుగొమ్ముల శివ, గాదె టోని, తాళ్లగడ్డకు చెందిన తరుణ్ స్కూటర్‌పై గంజాయిని తరలిస్తుండగా సోమవారం పోలీసువాహనాలతనిఖీలో దొరికారు.వారిలో తరుణ్ పరారయ్యాడు. వీరిని విచారించగా తాము మున్యానాయక్ తండాకు చెందిన మహేష్ ద్వారా పెన్‌పహాడ్ మండలానికి చెందిన దినేష్ వద్ద 25 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ను కొనుగోలుచేసి రూ.500కు కుడకుడ శివారులో తాగుతున్నారు.అంతేగాకుండా ఇతరులకు కూడా విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది.ఈ క్రమంలో సోమవారం 20ప్యాకెట్లు కొనుగోలు చేసి వాటిలో రెండు ప్యాకెట్లను తాగారు.మిగతా ప్యాకెట్లను ముగ్గురు కలిసి అమ్మేందుకు వెళ్తుండగాపోలీసులకు పట్టుబడ్డారు.వీరిలో తరుణ్‌తో పాటు దినేష్,మహేష్ పరారీలో ఉన్నారు.తహసీల్దార్ రంగారావు పంచనామా చేశారు.వీరి నుండి పోలీసులు రెండు సెల్‌ఫోన్లు, స్కూటర్‌ను, 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డికి కోర్టుకు రిమాండ్ చేశారు.



నివాళులర్పించిన వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజారుకు చెందిన నకిరేకంటి రామచంద్ర సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు.ఆయన వెంట కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, మున్న వెంకన్న, తదితరులు ఉన్నారు.

రూ.10.50లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టౌన్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి సిబ్బంది తో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో మధ్యప్రదేశ్ , చింద్వారా, గ్రామానికి చెందిన భరత్ లాల్ కమ్లే చెందిన వాహనాన్ని తనిఖీ చేయగా అందులో పది లక్షల 50 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని నగదు ను ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదును, మద్యం, గంజాయి తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన ఈదుల కృష్ణయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు, రైతు సమన్వయ కమిటీ జిల్లా డైరెక్టర్ ఈదుల కృష్ణయ్యయాదవ్ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు.

భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసా నిస్తుందని సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక 2 వ వార్డులోని కోమటికుంటలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఈనెల 30 న మీ అమూల్య ఓటును కారు గుర్తుకు వేసీ మరొసారి ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



సుంకరి రమేశ్‌ను పరామర్శించిన జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అనారోగ్యంతో చికిత్సపొందుతూ కోలుకుంటున్న బారాసా జిల్లా నాయకులు 19 వ వార్డ్ కౌన్సిలర్ సుంకరి అరుణ భర్త రమేష్‌ను సోమవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్ లోని వారి స్వగృహంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట చివ్వెంల జెడ్పీటీసీ సంజీవనాయక్, చంద్రు నాయక్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

• ఎంపీ నల్లమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-మఠంపల్లి

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమని ఎంపీ,కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ 75 స్థానాలకు పైగా గెలుస్తామన్నారు.పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రూ.వందలకోట్లు సంపాదించారన్నారు.రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండలంలో లిఫ్టులు ఏర్పాటు చేయించి వేలాది ఎకరాల బీడుభూములను సాగులోకి తెచ్చానని గుర్తుచేశారు.రహదారులు, కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేశానన్నారు.కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ హుస్సేన్‌తో పాటు వందలాదిమంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.మండల అధ్యక్షుడు ముఖ్యమంజీనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ మలికంటి అంజమ్మ బుచ్చయ్య, హుజూర్‌నగర్ ఎంపీపీ శ్రీనివాస్, ఎల్లారెడ్డి,అప్పిరెడ్డి, వంటిపులి శ్రీనివాస్,పున్నయ్య అప్పారావు,కిశోర్‌రెడ్డి, సింగారపు సైదులు,సింగారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమపథకాల అమలు సాధ్యం



నవతెలంగాణ-నాగారం

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని పసునూరు, పస్తాల, లక్ష్మాపురం, శాంతినగర్, నాగారం గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు.అంతకుముందు ఆయనకు ఆయా గ్రామాలలో మహిళలు వీరతిలకం దిద్ది మంగళహారతులు, డప్పు చప్పులతో కోలాహాలంగా కళాస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నియోజకవర్గానికి నీళు తీసుకువచ్చి సస్యశ్యామలం చేశామని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు కులంకుశంగా వివరించారు వచ్చే శాసనసభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్,వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, రైతుసమన్వయసమితి జిల్లా సభ్యులు పొదిల రమేష్‌గౌడ్, మల్యాల అశోక్, సర్పంచులు వేల్పులసాలయ్య, మల్యాల ఈశ్వరమ్మ, కుంటపల్లి సుధాకర్, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-డిండి

బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో గోర ప్రమాదం తప్పిన సంఘటన డిండి మండలంలో సోమవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం డిండి మండలం దిండి నుండి దేవరకొండ వెళుతున్న అచ్చంపేట డిపో ఆర్టీసీ బస్సు బాపన్ కుంట దాటిన తర్వాత మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను తప్పించేందుకు బస్సు డ్రైవర్ బస్సును పక్కనే ఉన్న చెట్ల పొదలలోకి తీసుకెళ్లాడు. ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ వ్యక్తి మూలమలుపు తిరుగుతున్న బస్సును చూసి వెంటనే బ్రేక్ వేగా సైకిల్ మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడిపోయారు. మోటార్ సైకిల్ పై ఉన్న స్త్రీ, ఇద్దరు బాబులకు స్వల్ప గాయాలయ్యాయి బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సులు నడపడం వల్ల ఘోర ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

మీ కడుపున పుట్టిన బిడ్డగా.. మీ ముందుకొస్తున్నా ఆశీర్వదించండి

• బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

మీ కడుపున పుట్టిన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని.. ప్రతి ఒక్క తల్లి ఆశీర్వదించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కోరారు.సోమవారం స్థానిక కుడకుడ గ్రామ పరిధిలోని మ్యాక్స్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించిన అంత్యోదయ మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం ప్రతినిధుల మహాసభలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలు కలిసి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ ,ప్రస్తుత ప్రభుత్వం వలన అప్పుల తెలంగాణగా మారిందని ఆరోపించారు.పావులావడ్డీ పేరుతో మహిళా సంఘాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.పావులా వడ్డీ రుణాలు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఇంటి నుండి ఇచ్చేవి కావన్నారు.మనం పన్ను రూపంలో చెల్లిస్తే వచ్చే ఆదాయం నుంచి బ్యాంకులు మహిళలకు రుణాలు ఇస్తున్నాయని తెలిపారు.మహిళలు చైతన్యవంతులని గ్రహించి ప్రభుత్వం ఏర్పాటైతే రూ.3000 రూపాయలు ఇస్తామని మోసపూరిత మాటలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి మాటలు మహిళలు నమ్మవద్దని రానున్న ఎన్నికల్లో జగదీశ్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే సూర్యాపేట



నియోజకవర్గ ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మహిళల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బీఎస్పీలో పట్టణవాసుల చేరిక

సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులకు చెందిన యువకులు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామాలు చేసి సోమవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు అందరూ యువత యువకులు బీఎస్పీని గెలిపించాలని కోరారు.అనంతరం బీఎస్పీ నాయకులు పిడమర్తి ప్రశాంత్ ఆధ్వర్యంలో చేరిన వారిలో 29వ వార్డు ఇన్‌చార్జి ప్రవీణ్, మెడికల్ షాప్‌ల ఇన్‌చార్జి కోడి పర్శి, కృష్ణ, సురేష్, వెంకన్న, ప్రవీణ్, దుర్గాప్రసాద్, శ్రీను, రంజిత్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ- భువనగిరి రూరల్



పోచంపల్లి మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వెంకటేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, హరిశంకర్ గౌడ్, రాముత్యం గౌడ్, అమనకంటి వెంకటేష్, మల్లేష్, విజయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాక మల్లేశం యాదవ్, సామ మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ :ఎంపీపీ నూతి రమేష్ వైసిపి బాతరాజు ఉమా బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం వరకట్పల్లి గ్రామానికి చెందిన ముఖ్య బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో 50 మంది చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .

కాంగ్రెస్ మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరు



• ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలంలోని కంది తండా నుండి మంతపురి వరకు వివిధ గ్రామాలలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. టంగుటూరు, సారాజుపేట, కొల్లూరు ,మందనపల్లి, మంతపురి, తూర్పు గూడెంలలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేశానని, మూడోసారిగా ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో భాగంగా సాయి గూడెం,పట్టణంలోని పలు వార్డులలో స్థానికబీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మంగళ హారతులతో ఎమ్మెల్యేకు మహిళలు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని పార్టీల నాయకుల దగ్గర డబ్బులు తీసుకోండి

• ఓటు మాత్రం ఏనుగుగుర్తుకు వేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



అన్ని పార్టీల నాయకుల దగ్గర డబ్బులు తీసుకోని, ఓటు మాత్రం ఏనుగు గుర్తుకు వేయాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ కోరారు. మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని మాచారం, దూపహడ్ గ్రామాలలో వివిధ పార్టీల నాయకులను ఆదివారం బీఎస్పీలోనికి పార్టీ జెండాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు బహుజనులపై కపట ప్రేమ చూపిస్తున్నారని, హామీలు నెరవేర్చని బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అందరూ కలిసి ఏనుగు గుర్తుపై ఓటు వేసి స్థానికుడైన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు అడుగడుగునా ప్రజలు కోలాట బృందాలతో, బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్, గండూరి రమేష్, జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, మండల అధ్యక్షులు బీపంగి నాగరాజు, మండల ఇన్‌చార్జి రణపంగ శ్రవణ్, నాయకులు బాణాల విజయ్, మంద్ర మల్లయ్య, ఒగ్గు వెంకన్న, బొల్లక లింగయ్య, గుగ్గిళ్ళ శ్యామ్‌సన్, ఎర్రయ్య, గుంజవేణు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• హుజూర్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్:హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనూ, రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక చేసిన



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం మండల స్థాయి కన్వీనర్లు,ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిజాయతీతో పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో నాలుగున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు.బీఆర్ఎస్ నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై పట్టుకున్న వ్యక్తి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అని, ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రజాసమస్యలపై ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు.మరోసారి ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలకు ఎంతైనా ఉందన్నారు.అనంతరం రిటైర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శానంపూడి సైదిరెడ్డి మాట్లాడారు.వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక మిర్యాలగూడ రోడ్డు నందు గల వేర్ హౌస్ గోడౌన్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు,అన్నం శౌరిరెడ్డి,సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య,హరిబాబు,పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జోరందుకున్న నామినేషన్ల పర్వం

• ఉమ్మడి జిల్లాలో 29 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నామినేషన్ల గడువు సమయం దగ్గర పడుతున్న కొద్ది నామినేషన్లు జోరందుకుంటున్నాయి సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నల్గొండ జిల్లాలో 11 నామినేషన్లు సూర్యాపేట జిల్లాలో 10 నామినేషన్లు భువనగిరి యాదాద్రి జిల్లాలో 8 నామినేషన్ను దాఖలు అయ్యాయి ఇందులో ఇందులో కొందరు రెండో సెట్ గా నామినేషన్ వేశారు. ఇంకా కేవలం మూడు రోజుల మాత్రమే గడువు ఉండడంతో నామినేషన్లు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. నేడు మంగళవారం కావడంతో నామినేషన్ వేసినందుకు అభ్యర్థులు ఆసక్తి చూపించరు. 8న బుధవారం 9న బుధవారం 10న శుక్రవారం మూడు రోజులు మంచి రోజులు ఉండడంతో ఈ మూడు రోజుల్లోనే ఎక్కువ మంది నామినేషన్ వేయనున్నారు. ప్రధానంగా ఈనెల 9న ఏకాదశి కావడంతో అదేరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొదటి రోజు 16 రెండో రోజు శనివారం 28 నామినేషన్ వచ్చాయి ఇప్పటివరకు 3 రోజులకు గాను మొత్తం 73 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

నల్గొండలో 11 నామినేషన్లు..

మిర్యాలగూడ నియోజకవర్గంలో సోమవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున బంటు రవి స్వతంత్ర అభ్యర్థిగా బోలా సాని



కృష్ణయ్య, బిజెపి తరపున జవాజి సత్యనారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. కాగా ఇప్పుడు వరకు ఈ నియోజకవర్గంలో నుండి ఇద్దరు రెండు సెట్ల చొప్పున నామినేషన్లు గతంలోనే దాఖలు చేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గం నుండి ఐదు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. సోమవారం మిర్యాలగూడ గూడ కు చెందిన పోతుగంటి కాశయ్య ఎంసీపీఐయూ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఇప్పటి వరకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. దేవరకొండలో రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా కేలా వత్ వస్య నాయక్. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా మూడవత్ వెంకటేష్ ,నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు దేవరకొండ నియోజకవర్గంలో 6 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నల్గొండలో పిల్లి రామరాజు ఫార్వర్డ్ బ్లాక్ నుంచి మరో సెట్ దాఖలు చేశారు. మునుగోడు నియోజకవర్గం లో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కర్నాటి వెంకటయ్య, ఇండిపెండెంట్గా కిన్నెర యాదయ్య, నర్సి స్వామీలు నామినేషన్లు వేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో భోజన సమాజ్ పార్టీ తరపున రాణి ప్రియదర్శిని నామినేషన్ వేశారు.

సూర్యాపేట జిల్లాలో 10 నామినేషన్లు..

దాఖలు అయ్యాయి. సూర్యాపేట నియోజకవర్గం నుండి సోమవారం మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా ఒగ్గు వెంకన్న, మారం వెంకటరెడ్డి, రిపబ్లిక్ సేన పార్టీ తరపున కిరణ్ వంగపల్లి నామినేషన్ దాఖలు చేశారు. హుజూర్ నగర్ నియోజక వర్గంలో ఎం సి పి ఐ యు పార్టీ నుంచి వస్కుల సైదమ్మ నామినేషన్ దాఖలు చేశారు. కోదాడ నియోజక వర్గంలో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుండి డా. మల్లెబోయిన ఆంజనేయులు, సరసాని సుధాకర్ రెడ్డి, ఉపేందర్ తండు, గంగిరెడ్డి కోటి రెడ్డి ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. మెరిగా సైదాబాబు ధర్మ సమాజ్ పార్టీ తరుపున వేశారు. కోదాడలో మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్ బి) తరపున మల్లెబోయిన అంజి యాదవ్, ధర్మసమాజ్ పార్టీ నుండి మెరిగా సైదాబాబు , స్వతంత్ర అభ్యర్థిగా సుధాకర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇటికాల చిరంజీవి నామినేషన్ దాఖలు చేశారు.

యాదాద్రి భువనగిరిలో 8 నామినేషన్లు...

భువనగిరి నియోజకవర్గం లో నాలుగు నామినేషన్లు వచ్చాయి.నల్ల నరేందర్(ధర్మసమాజ్ పార్టీ) నేల్ల నరసింహ (అలియాన్స్ డెమోక్రటిక్ పార్టీ), స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్లు ,పంజాల సురేష్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ సోమవారం భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారికి అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలో నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. పెంట రమేష్ (బహుజన ముక్తి పార్టీ),వి.శ్రీనివాస్ రెడ్డి (స్వతంత్ర),గజ్జల రామచంద్రారెడ్డి (స్వతంత్ర), శివకుమార్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ)ల నుండి నామినేషన్ ఆలేరు ఎన్నికల అధికారికి అందజేశారు.



పగటి వేషగాళ్ల మాటలు నమ్మొద్దు

• బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి

నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పగటివేషగాళ్ల మాటలు నమ్మొద్దని మళ్లీ గెలిచేది తామేనని, అభివృద్ధి చేసేది తామే గెలిచేదీ తామేనని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరావు అన్నారు. సోమవారం అడవిదేవులపల్లి మండలంలోని నడిగడ్డ, నల్లమిట్ట తండా, బంగారికుంటతండా, ముల్కచర్ల, బాల్నేపల్లి, చిట్యాల, ముదిమాణిక్యం గ్రామాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గిరిజన మహిళలు సంప్రదాయంగా నృత్య ప్రదర్శనలు చేసి అలరింపజేసారు. ఎన్నికల ప్రచార యాత్ర నుద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామాలు, తండాలు అభివృద్ధిపై సుదీర్ఘకాలం ప్రత్యేక దృష్టి సాధించానని, అందులో భాగంగానే, రోడ్లు, విద్యుత్, సాగునీరు, త్రాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసానన్నారు. తేలాండ్ భూములు కలిగిన ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మంజూరు చేయించడం జరిగిందన్నారు. పోడు పట్టాలు, అసైన్డ్ భూముల పట్టాలు పంపిణీ చేసామన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో అనేక పథకాలు తీసుకువచ్చి అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలు, తండాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలకు చేరువైన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. నవంబర్ 30 న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గింపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్రా సేహ్యానాయక్, వైస్ ఎంపిపి కురాకుల మల్లేశ్వరి గోపీనాథ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చినరామయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్తు మర్రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు,బిఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శీను, బి ఆర్ఎస్ నాయకులు గుండా సీతారామయ్య, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, అడవిదేవులపల్లి ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, కోఆప్షన్ సభ్యుడ్ను బాజ్జాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

బతికుండగానే తల్లిని శ్మశాన వాటికలో వదిలేశాడు

నవతెలంగాణ మిర్యాలగూడ



నవ మోసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తల్లిని అనారోగ్య సమయంలో అన్నీ తానే చూసుకోవాల్సిన కొడుకు భారం అనుకోని బతికి ఉండగానే స్మశాన వాటికలో వదిలేసిన విచార ఘటన ఆలస్యంగా మిర్యాలగూడలో వెలుగు చూసింది. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్న ఈ సంఘటన కలిచి వేసింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం రావులపాడు కు చెందిన చింతకాయల వెంకట్రాత్నమ్మ (65) ఏడుకొండలకు ఒక కుమారుడు కుమార్తె ఉన్నది ఇద్దరి పెళ్లిళ్లు కూడా చేశారు. వెంకటరత్నం గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది తన తల్లి భారం అనుకున్న ఆ కుమారుడు వెంకటేష్ తన భార్యతో కలిసి అప్పి ఆటలో తీసుకొచ్చి మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా శ్మశాన వాటికలో శుక్రవారం రాత్రి వదిలేసి వెళ్లారు. ఆ సమయంలో కొడకా వెంకట్రావు నన్ను వదిలేసి వెళ్లకు రా అని ప్రాధయపడిన వినకుండా కొడుకు కోడలు కలిసి ఆ తల్లిని చితకబాది వదిలేసి వెళ్లారు. మరుసటి రోజు స్మశాన వాటికలో మొక్కలకు నీళ్లు పోసేందుకు వెళ్లిన గ్రామపంచాయతీ సిబ్బంది రవి కు కనిపించింది. ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా సర్పంచ్ ధనావత్ రామచంద్రనాయక్ సమాచారం అందించారు అయితే సూచన మేరకు మా వృద్ధురాలిని రేకుల షెడ్డు కింద ఉంచి ఆహారం నీళ్లు అందించారు ఈ విషయాన్ని సర్పంచ్ రామచంద్రనాయక్ రూరల్ పోలీసులకు, మహిళా శిశు సంక్షేమ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14567 కు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అధికారులు సంఘటన చేరుకొని ఆ వృద్ధురాలిని ఆ ఏరియా నుంచి తరలించి చికిత్స అందించారు.

కౌన్సిలింగ్ ఇచ్చి కొడుకుకు తల్లి అప్పగింత

ఆ వృద్ధురాలు నుండి వివరాలు సేకరించిన పోలీసులు ఆంధ్ర రాష్ట్రంలోని దాచేపల్లి పోలీసుల సహకారంతో కొడుకు వెంకటేష్‌ను అతని భార్యను స్టేషన్కు పిలిపించారు. కన్నతల్లిని అలా వదిలేసి వెళ్లడం సరికాదని వయోవృద్ధులను ఆలనా పాలన చేసుకోకపోతే తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటి తప్పుగా భావించి తల్లిని బాగా చూసుకుంటానని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో తల్లిని కొడుకుకు అప్పగించారు. విషయం తెలుసుకున్న ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఏరియా ఆసుపత్రికి వెళ్లి వృద్ధురాలిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు తక్షణమే స్పందించి వృద్ధురాలి పాలన పాలన చూసిన సర్పంచ్ రామచంద్రనాయక్ అభినందించారు. ఆ వృద్ధురాలికి 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ ఎస్ ఐ ఉమాపతి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నాగిరెడ్డి అన్నపూర్ణ సేవా సమితి భీమనపల్లి శ్రీకాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

9 కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



నియోజకవర్గం లోని దామరచర్ల మండలంలోని తాళ్ళ వీరప్పగూడె గ్రామంలో సోమవారం మిర్యాల గూడ ఎక్సయిస్ పోలీసులు 5కేజీల గంజాయి స్వాధీనం చేసున్నారు. ఒరిస్సా కి చెందిన మనోరంజన్ సర్కార్ జార?ండ్ కి చెందిన మహ్మన్ షకీల్ అన్సరి లు ముఠాగ ఏర్పడి దామరచర్ల పరిసరాల్లో గంజాయి విక్రయిస్తున్నారు. విశ్వాసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు చేయగా బైక్ పై అక్రమంగా రవాణా చేయుచున్న 5కేజీల గంజాయి తరలిస్తు పట్టుబడినట్లు పేర్కొన్నారు. నిందితులతో పాటు బైక్ సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. అదేవిదంగా నల్లగొండలో మనోహర్ సర్కార్ యింటిని సోదా చేయగా 4కిలోల 250గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు. మొత్తం 9కిలోల 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ బీఫామ్ అందుకున్న బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికైన బీర్ల ఐలయ్య సోమవారం హైదరాబాద్ గాంధీభవన్లో కాంగ్రెస్ బీఫాం ను ఏఐసిసి ప్రధాన కార్యదర్శి పిసి విశ్వనాథ్ కార్యదర్శి రోహిత్ చౌదరి పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఆలేరులో తన గెలుపు తథ్యమన్నారు.తన ను ఆశీర్వదించి టికెట్ కేటాయించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.భువనగిరి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండేం సంజీవరెడ్డి,పిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ,ఆలేరు ఎంపీపీ అశోక్ ,గుండాల మాజీ జెడ్పిటిసి యాదగిరి ,ఎస్సీ సెల్ కన్వీనర్ నీల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
యాదాద్రి భువనగిరి
మంగళవారం | నవంబర్ 7 2023 | www.navatelangana.com

లింగయ్యను బ్రహ్మ దేవుడొచ్చిన కాపాడలేడు

- నీ బొంద నువ్వే తీసుకున్నావు లింగయ్య
- మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ- రామన్నపేట

బ్రహ్మదేవుడు దిగొచ్చిన నకిరేకల్ నియోజకవర్గంలో లింగయ్యను గెలిపించలేరని, కాపాడలేడని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ, రోడ్ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య అనే బొమ్మ పులిపోయింది నిజమైన టైగర్ వేముల వీరేశం వచ్చాడని ఆయన మా కోమటిరెడ్డి బ్రదర్స్ కు మూడవ తమ్ముడని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ని బొంద పెట్టాలన్నారు. భూమి ఆకాశం ఒకటైన నీవు గెలవలేవని, నకరికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందన్నారు. మునుగోడు లో వంద మంది ఎమ్మెల్యేలు, 30 మంది మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు కలిసి నన్ను ఓడించారని, కెసిఆర్ కు, కేటీఆర్ కు మూడు చెరువుల నీరు తాపించానన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని, కెసిఆర్ కు ఇప్పటికే సిగ్నల్ వచ్చాయని, అందుకే ఓడిపోతే రెస్టు తీసుకుంటామని అంటున్నారన్నారు. ప్రజలు వచ్చే నెల 3న నియోజకవర్గం బయట వరకు తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ లింగయ్యకు పిచ్చి లేసిందని ఆయన ఏమేమో మాట్లాడుతున్నారని, ఆయన మాటలను పట్టించుకోవద్దని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన సూచించారు. అందరం కష్టపడి పని చేద్దామని మనం కాపాడడానికి కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నారని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర పరిశీలకులు పర్వీస్, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు సంబయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ లు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాడురి జ్యోతి, సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్, కడమంచి సంధ్య స్వామి, గుత్త నరసింహారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకట రాజారెడ్డి, ఎండి జమీరుద్దీన్, పున్న రమేష్, నల్ల వెంకట్రెడ్డి, పూస బాలకిషన్, గంగుల కృష్ణారెడ్డి, నాయకులు తదితరులున్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఆ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, నార్మార్క్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, 59 ఉపకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి, వివిధ గ్రామాలకు చెందిన 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో సర్పంచ్ బోయిని పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు, గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 110మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 33 మందిని రేపర్ చేశారు.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఇమ్రాన్, రంజిత, దస్తాగిరి ,స్రావిక, శ్రీకృష్ణ, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, సత్యనారాయణ, శ్రావని పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన పాండురంగారెడ్డి

నవతెలంగాణ- వలిగొండ

భువనగిరి నియోజకవర్గానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు గూడూరు పాండు రంగా రెడ్డి సోమవారం హైదరాబాదులోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.



మునుగోడులో బీఆర్ఎస్‌కు షాక్

- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని నిరసిస్తూ మూకుమడి రాజీనామాలు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఆ పార్టీ నేతలు సోమవారం రాజీనామాలు చేసి భారీ షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మునుగోడులో టిక్కెట్ ఇవ్వొద్దని ఉప ఎన్నికల ముందు నుంచి నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నా అధిష్టానంతమని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అసమ్మతి నేతలు గత్యంతరం లేని పరిస్థితుల్లో రాజీనామాలకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.ఇటీవల మునుగోడు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభను సహితం బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.రాజీనామా చేసిన వారిలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,నాంపల్లి జెడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి,మునుగోడు జడ్పీటీసీ నారబోయిన స్వరూప రవి,నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,నాంపల్లి వైఎస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్,మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణా లింగస్వామి గౌడ్ ఉన్నారు.



డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

రోడ్డు డివైడర్‌ను ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక వ్యక్తికి తీవ్ర గాయాల ఆయన సంఘటన మండల పరిధిలోని రాయగిరి పరిధిలో మాస్కుంట వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట లోని గుండ్లపల్లి కాలనీకి చెందిన బండారి కనకరాజు యాదవ్ (26) బైకుపై భువనగిరి వస్తుండగా మార్గమధ్యంలో డివైడర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వెనకాల కూర్చున్న యాదగిరిగుట్ట బీసీ కాలానికి చెందిన కునుసాల నాగరాజు తీవ్ర గాయాలయ్యాయి . 108 సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నాగరాజును హైదరాబాద్కు తరలించారు. మందుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.



కారు దిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలో బీఆర్ఎస్ పార్టీకిచెందిన సర్పంచులు మాజీ సర్పంచులు, అగ్ర నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర యాదవ్ ,ఆయన ముఖ్య అనుచరులు రెండు వందల మంది, కంచలుతండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, కేకే తండా సర్పంచ్ హరియా నాయక్, బోయిన్పల్లి సర్పంచ్ పుష్పమ్మ హనుమంత రెడ్డి,ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్,మాజీ సర్పంచులు ఎలిసెట్టి సుదర్శన్, రెడ్డియా నాయక్, అరుణయాదగిరి, తూముకుంట మాజీ ఉపసర్పంచ్ జాంగిర్, చీకటిమామిడి వార్డు సభ్యులు బూడిద రంజిత్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను చట్టసభలకు పంపండి

- సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేసే ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ నియోజకవర్గ ప్రజలు ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించి చట్టసభలకు పంపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి కోరారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచి ప్రజా ఉద్యమంలో ఉండే ఏకైక పార్టీ కమ్యూనిస్టులని అన్నారు. ప్రజా ఉద్యమాలను ప్రజల గొంతుకను శాసనసభలలో వినిపించేందుకు కొండమడుగు నరసింహ కు అమూల్యమైన ఓటు వెయ్యాలని కోరారు.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే తన ఎజెండాగా పెట్టుకొని సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడు కొండమడుగు నరసింహ కు ప్రజలు ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వెరిట్‌యాప్ ద్వారా లిక్కర్ దందాకు చెక్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా మద్యం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి వెరిట్ యాప్ రూపొందించబడిందని యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెరిట్ యాప్ ద్వారా మద్యం బాటిల్లు తెలంగాణ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చని లిక్కర్ బాటిల్ పై క్యూ ఆర్ కోడ్ ఉందని దానిని స్కాన్ చేస్తే మద్యం బాటిల్ ఏ రాష్ట్రానికి చెందినది తెలుసుకోవచ్చని,నాన్ డ్యూటీ లిక్కర్ ఎదో నకిలీ లిక్కర్ ఎదో తెలుసుకోవచ్చని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ వెరిట్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రజలకు తెలిపారు.అక్రమ గోదాములు,డంపులు, మద్యం అక్రమాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

రాజాపేటలో బీఆర్ఎస్ కళాబృందం ప్రదర్శన

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద ఈ కార్యక్రమం సాగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టో ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత చేపట్టిన కార్యక్రమాల తో పాటల రూపంలో కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల, పట్టణ టిఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

మండలంలోని పలు గ్రామాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయలని సీఐటీయూ మండల కార్యదర్శి సంగీ రాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గోళంకొండ గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. కారోబార్ రాజు ,గండి నరసింహ, వాటర్ మేన్ లక్ష్మయ్య, మారుపెల్లి ఎల్లమ్మ, కొంపెల్లి సుగుణమ్మ చిట్యాల మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గంలో నాలుగు నామినేషన్లు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి నియోజకవర్గం లో నల్ల నరేందర్(ధర్మసమాజ్ పార్టీ) నేల్ల నరసింహ (అలియాన్స్ డెమోక్రటిక్ పార్టీ), స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్లు ,పంజాల సురేష్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ సోమవారం భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారికి అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలో నాలుగు నామినేషన్లు .ఆలేరు నియోజకవర్గంలో పెంట రమేష్ (బహుజన ముక్తి పార్టీ),వి.శ్రీనివాస్ రెడ్డి (స్వతంత్ర),గజ్జల రామచంద్రారెడ్డి (స్వతంత్ర),శివకుమార్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ)ల నుండి నామినేషన్ ఆలేరు ఎన్నికల అధికారికి అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
7
మంగళవారం | నవంబర్ 7, 2023 | www.navatelangana.com

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి...

పోలీసులు,ఇతర సర్వేలెన్స్ టీమ్‌ల ద్వారా మొత్తం రూ. 42,00,46,385 నగదు, బంగారం, మద్యం, వస్తువులు సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో రూ. 11,02,1319 (పదకొండు కోట్ల రెండు లక్షల 1319 రూపాయలు) నగదును, రూ.27,01,35,625 విలువ గల బంగారు, వెండి, ఆభరణాలు, రెండు కోట్ల 89 లక్షల 22 వేల 622 రూ.ల విలువ గల 1,27,548 లీటర్ల మద్యం,6లక్షల 66 వేల 375 రూ లు డ్రగ్స్,22 లక్షల 77 వేల398 రూ. ల ఉచితాలు పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్,ఎక్సైజ్ శాఖల ద్వారా తనిఖీ ల్లో స్వాధీనంచేసుకొన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న కేసుల్లో జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి 24 గంటల్లో విడుదల చేస్తున్నట్లు,10 లక్షల కు మించి స్వాదీనం చేసుకున్న కేసుల్లో ఐటి.వాణిజ్య పన్నుల శాఖలకు సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలు పోలీస్ శాఖ, ఇన్కమ్ ట్యాక్స్, జీఎస్టీ, కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో ఏర్పాటు చేస్తున్నట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్, తదితర బృందాలతో ఇప్పటికే సమావేశాలు నిర్వహిచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల యంత్రాంగం తీసుకున్న చర్యల పట్ల అభినందిస్తూ ఎన్నికల లో అప్రమత్తంగా ఉంటూ పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,అకౌంటింగ్ టీమ్ లు ఎన్నికల వ్యయ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా, పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్లో అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పి అపూర్వ రావు, ఎంసిసి నోడల్ అధికారి, స్పెషల్ కలెక్టర్(భూ సేకరణ) హరి సింగ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకైన కమ్యూనిస్టులను గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి...

16 గంటలకు పైగా ప్రజల కోసం పనిచేసే తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు తాను గెలిచిన వెంటనే జర్నలిస్టులకు 300 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడంతోపాటు ఇళ్ల నిర్మాణం కోసం పది లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేసే విదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నిధులు, నీళ్ల, నియామకాల సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కలిసొచ్చే వారిని, పార్టీలను కలుపుకొని పోయి ఎన్నికలోకి పోతామని చెప్పారు. రాష్ట్రంలో 14 మంది అభ్యర్థులను ప్రకటించామని, మరో 3,4 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ను ఎంపిక చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో మరి కొన్ని చోట్ల పోటీ చేస్తామని, వారి పేర్లను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ నెల 9న నామినేషన్ వేస్తామని, దీనికి నియోజకవర్గ పరిధిలో వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, కె.రమేష్, పాపి రెడ్డి, సైదులు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఖాజా మొయినోద్దీన్ పాల్గొన్నారు.

వీడని ఉత్కంఠ..!

మొదటిపేజీ తరువాయి...

మధ్యనే తీవ్ర పోటీ నిలుకొంది.

పొత్తుల పేరుతో జాప్యం

రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరుగా మిర్యాలగూడ నియోజవర్గ స్థానం నిలిచింది. అలాంటి నియోజకవర్గానికి కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్టానానికి ఎప్పుడు తలనొప్పి గానే ఉంటుంది. ఇక్కడి నుంచి పోటీ చేసే ఆశావాహులు ఎక్కువగా ఉండడం వల్ల అభ్యర్థి ఎంపిక చేయడం పట్ల తీవ్ర జాప్యం జరుగుతుంది 2018 ఎన్నికల్లో సైతం నామినేషన్ చివరి రోజున ఆర్.కృష్ణయ్యను అభ్యర్థిగా ప్రకటించారు. ఎన్నికల్లో సిపిఎం నుంచి పొత్తు కుదుర్చుకునేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ మిర్యాలగూడ స్థానాన్ని ముందుగానే సిపిఎం కు కేటాయించింది.సీపీఐ(ఎం)కు కేటాయించిన రెండో స్థానం ఖమ్మం జిల్లాలో వైరా ఉండగా దానిని కేటాయించిన విషయంలో కాంగ్రెస్ మాట మార్చడంతో పొత్తు మొదటికి వచ్చింది. ఇరు పార్టీల నాయకులు చర్చలు జరిపినప్పటికీ సమస్య కొలిక్కి రాకపోవడంతో కాంగ్రెస్ జాప్యాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించి అభ్యర్థులను ప్రకటించింది. ఆ పార్టీ ప్రకటించిన మొదటి విడత జాబితాలో మిర్యాలగూడ తరపున జూలకంటి రంగారెడ్డి పేరు ప్రకటించడంతో కాంగ్రెస్ ఆశావాహులకు లైన్ క్లియర్ అయింది. కాంగ్రెస్ తరపున ఈ స్థానానికి 18 మంది పోటీ పడుతుండగా ప్రధానంగా సామాజికవేత్త భత్తుల లక్ష్మారెడ్డి మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీరారెడ్డి డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి, బీసీ కోటలో చిరుమర్రి కృష్ణయ్య రామలింగ యాదవ్ ప్రధానంగా పోటీపడుతున్నారు. కాంగ్రెస్ చేపట్టిన అనేక సర్వేల్లో లక్ష్మారెడ్డి పేరు వినిపించడంతో పాటు ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి మద్దతు తెలపడంతో ఇతని పేరు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతుంది. నేడు, రేపు పేరు ప్రకటించనున్నట్టు అతని అనుచరులు పేర్కొంటున్నారు. కాగా అతని టికెట్ ఇస్తే తాము సహకరించమని పాత కాంగ్రెస్ క్యాడర్ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మాచారం గ్రామ ఆవాసం విద్యానగర్‌కు చెందిన గద్దల నాగమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతుండగా విషయాన్ని రాజేష్ అన్న యువసేన సభ్యుల ద్వారా తెలుసుకుని వెంటనే స్పందించి బీఆర్ఎస్ మండలనాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి సోమవారం రూ. 5వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, రోసుబాబు, సంజీవ, ముత్తయ్య, రాములు,ఎల్లయ్య, సైదులు, బాబు, నాగయ్య, సైదులు, మహేందర్, సతీష్, పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుకోసం పాదయాత్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి యాదగిరిగుట్ట దేవస్థానం వరకు సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జక్క కవిత రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ రాఘవేంద్ర యువసేన ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బలుగురి మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే కూతురు పైల మన్విత రెడ్డి, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, బొల్లెపల్లి మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్, సిరివెనీకుంట సర్పంచ్ పడాల అనిత వెంకటేష్, మాజీ సర్పంచ్ చింతల శంకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సబర్ కార్ వెంకటేష్, ఉప సర్పంచ్ ఎస్.కె జమాల్, వార్డ్ నెంబర్లు సుదగాని సురేష్, చుక్క సురేందర్, చుక్క శ్రావణ్, గుండు మల్లారెడ్డి, షేక్ షేక్, గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క పద్మయ్య, పాల్గొన్నారు.



నేడు తిరుమలగిరిలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో మంగళవారం బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు.సోమవారంఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏడవ తేదీన మర్రికుంట, వెలిశాల,సిద్ధి సముద్రం, మొండి చింత తండా, రాజ నాయక్ తండా, రాఘవాపురం, గుండెపురి, కేఆర్‌కే తండా, బండ్లపల్లి, మాలిపురం గ్రామాల్లో ప్రచారం జరుగుతుందని చెప్పారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను ఆశీర్వదించండి

- పారదర్శక పాలన సీపీఐ(ఎం)తో సాధ్యం
- జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

నిరుపేద కుటుంబంలో పుట్టి పేదల అభ్యున్నతి కోసం సామాజిక సేవలో పనిచేస్తున్న ప్రజల పక్షపాతి సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహులు భువనగిరి నియోజకవర్గంలో బలపరిచి ఆశీర్వదించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం యోధుడు రావి నారాయణరెడ్డి వారసత్వం పునికి పుచ్చుకున్న ఆ పార్టీ అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి ఈ ప్రాంతంలో విజయం సాధించిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉండి వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. సామాజిక, ప్రజాస్వామ్య, లౌకిక, ప్రజాతంత్ర, అభ్యుదయవాదులు సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యేగా రెండు మార్లు ఎన్నికై బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయించడంలో విఫలమైనారని తెలిపారు.ఈ ప్రాంతంలో మూసీ నది కాలువ మురికితో అత్యంత విషతుల్యమైన రసాయన పదార్థాలతో ప్రవహిస్తుందన్నారు. ఈ కాలువలోని నీటిని శుద్ధి చేయడానికి ప్రక్షాళనకు ఏనాడు ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులపై ఆ పార్టీ కమిటీకి పూర్తి అవగాహన ఉందన్నారు. సీపీఐ(ఎం) మాత్రమే పారదర్శక పాలన అందిస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారానే ప్రజలకు అందే విధంగా కృషి చేసి గ్రామ స్వరాజ్యానికి కట్టుబడి ఉన్నామన్నారు.



2014లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ చేయలేదన్నారు. నియోజకవర్గంలో మతసామారస్యం, లౌకికవాదం ఉండాలంటే సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థిని ప్రజలు గుర్తించి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సీపీఐ(ఎం)అభ్యర్థి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా తనను రాష్ట్ర జిల్లా కమిటీలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.తాను 35 ఏండ్లప్రజా జీవితంలో ఉంటూ ప్రజల సమస్యలపై పని చేస్తున్నానన్నారు. భువనగిరి మండలం ముత్తిరెడ్డి గ్రామానికి చెందిన తను భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్ లాలో హైస్కూల్ విద్య చదివానన్నారు. 1982లో ఎస్ఎఫ్ఐ సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశానన్నారు. 1992లో సీపీఐ(ఎం) సభ్యత్వం తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతరం జరిగే పోరాటాల్లో పాల్గొన్నానని తెలిపారు. ప్రజానాట్యమండలి, కుల వివక్షత పోరాట కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం మారుమూల ప్రాంతాలకు తో తనకు అవగాహన ఉందని తెలిపారు. అసంఘటితనంగా కార్మికులు చేనేత దళిత సామాజికంగా వెనుకబడ్డ వర్గాల కోసం పనిచేస్తూ సీపీఐ(ఎం) పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశానన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నాడు జరిగిన 1887 కిలోమీటర్ల పాదయాత్ర బృందంలో తను ఉన్నానన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన పాదయాత్రలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం కోసం పోరాటాలు చేశామన్నారు. భువనగిరి నియోజకవర్గం చాలా వెనుకబడ్డ ప్రాంతమని తెలిపారు. రాష్ట్ర రాజధానికి కోత వేటు లో ఉన్న ఈ ప్రాంతం విద్య ,వైద్య, ఆరోగ్యం, అభివృద్ధిలో వెనుకబాటు తనం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఉన్న మురుగు కాలువలను రోడ్లను ధ్వంసం చేసి బినామీలతో కాంట్రాక్టు పనులు చేయించారన్నారు. పోచంపల్లి మండలంలో భూముల అమ్మకాలు సింగిల్ విండో లక్షలాది రూపాయల కుంభకోణం అధికార పార్టీ నాయకులు చేశారన్నారు. ఏ అభ్యర్థి ఏ పార్టీలో ఉంటారో లేదో తెలవదని అలాంటి పరిస్థితులు భువనగిరి నియోజకవర్గంలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలు మారుతుంటాడని విమర్శించారు. భవిష్యత్తులో అదే పార్టీలో ఉంటాడో లేదో అతనికే తెలవదని ఎద్దేవా చేశారు. బిజెపి అభ్యర్థికి అధికార దాహం తప్ప నియోజకవర్గ సమస్యలు ప్రజలపై కనీస అవగాహన లేదన్నారు. ఆ పార్టీల వారికి డబ్బులు ఉన్నాయని తనకు మాత్రం సామాజిక విప్లవ ప్రజా పోరాటాలే అండగా ఉంటాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ సాంకేతిక విద్య కోసం కృషి చేస్తానన్నారు. వైద్య ఆరోగ్యం ప్రజలకు అందేటట్లు చేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరు మల్లేశం, నాయకులు దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, వనం రాజు, వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

'కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టిన కేసీఆర్'

- కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

కమీషన్లకు కక్కుర్తిపడి కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.గరిడేపల్లిలో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు.మూడేండ్లకే కుంగిన మేడిగడ్డ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతికి, దోపిడికి నిదర్శనంగా నిలిచిందన్నారు.ఒక్క ఎకరానికి నీళ్లు అందించక ముందే రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగిందంటే ఎంత అవినీతి జరిగిందో తెలుస్తుందన్నారు.



గరిడేపల్లిలో..

తెలంగాణ ప్రజల జీవితాన్ని తాకట్టు పెట్టి లక్ష కోట్ల ప్ర జాధనాన్ని దోచుకున్నారని తెలిపారు.60 ఏండ్ల కిందకట్టిన సాగర్ ప్రాజెక్టు ఈప్రాంత ప్రజలకు లక్షల ఎకరాలకు నీరందిస్తుండగా, ఎన్నో ప్రకృతి వైపరిత్యాలు వచ్చిన తట్టుకుని నిలబడిన విషయం కళ్లముందు కనిపిస్తుండగా మూడెండ్ల కింద కట్టిన మేడిగడ్డ ఎలాంటి ప్రకృతి వైపరిత్యాలు రాకున్నప్పటికి కుంగిపోయి కూలిపోయే పరిస్థితి వచ్చిందంటే ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేస్తున్న కేసీఆర్ సాగర్ ప్రాజెక్టుపై మాట్లాడుతుండడం సిగ్గుచేటన్నారు.సాగర్, శ్రీశైలం, పోచంపాడు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నిర్మించిన నాటి నుంచి నేటివరకు లక్షల ఎకరాలకు సాగునీరందించి ఆయా ప్రాంతాలను సస్యశ్యామలం చేయడమే కాకుండా చెక్కు చెదరలేదన్నారు.కేసీఆర్ నుండి బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి వరకు ఎంతమేరకు అందితే అంతవరకు దోచుకోవడం.. దాచుకోవటం చేస్తున్నాడని ఆరోపించారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పోలీసుల వెనుక దాక్కొని ఎమ్మెల్యే సైదిరెడ్డి రాజకీయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో దౌర్జన్యంతో దోపిడీ పాలన సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీ స్కీంకు సంబంధించిన కార్డును పార్టీ సమన్వయకర్తలు మూడురోజుల్లో మండలంలోని ప్రతి తలుపు తట్టి అందించాలని కోరారు.మండలఅధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర నాయకులు అన్నపురెడ్డి అప్పిరెడ్డి, చక్రధర్, అధికార ప్రతినిధి పయిడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పీటీసీలు బచ్చలకూరి మట్టయ్య, పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ పెండెంసుజాత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మూలగుండ్లసీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, కటకం రమేష్, సుందరి నాగేశ్వరరావు, జుట్టుకొండ సత్యనారాయణ. చాంద్మియా, పరమేశ్,సందీప్, ఆరె కృష్ణారెడ్డి, బండా నర్సిరెడ్డి, శివనాయక్, ఎడవెల్లి చంద్రారెడ్డి,చిలకారెడ్డి, బాలసైదులు, భిక్షం, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అబద్ధాలు మాట్లాడుతున్న కేసీఆర్

నేరేడుచర్ల : ఓటమి భయంతోనే కేసీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని ఉత్తంకుమార్‌రెడ్డి ఆరోపించారు.నేరేడుచర్లలో జరిగిన కాంగ్రెస్ బూత్ కమిటీ సమన్వయ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఏనాడు ఎక్కడ కూడా రైతుబంధు ఆపమని అనలేదని, తన మాటల్ని బీఆర్ఎస్ వక్రీకరించి ఓటమి భయంతో అలా మాట్లాడుతున్నారన్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ రైతుబంధు ఆపమని ఎవరూ చెప్పలేదని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలోని పదేళ్ల దుష్ట పరిపాలన అంతమయ్యి, కాంగ్రెస్ పరిపాలనకు వస్తుందన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండల, అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, కొనతం వెంకటరెడ్డి, జెడ్పీటీసీ రాపోలు నరసయ్య అన్నపురెడ్డి చక్రధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్స్ బచ్చలకూరి ప్రకాష్, రణపంగా నాగయ్య, బైరెడ్డి జితేందర్, రెడ్డి.కొంజేటి జ్యోతి బాబు, చింతమల్ల సైదులు, గరిడేపల్లి మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీను, సప్పిడి నాగిరెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, గజ్జల కోటేశ్వరావు,మచ్చ శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడిన వారితో ఒరిగిందేమీ లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



బీఆర్ఎస్‌ను వదిలి వెళ్ళిన వారి వల్ల ఒరిగిందేమీ లేదనిఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొలల్ల మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం ప్రచారయాత్రలో భాగంగా అనంతగిరి మండలం కొత్తగూడెం, గొండ్రియల, లక్కవరం, శాంతినగర్, మొగలాయి కోట, కిష్టాపూరం, బొజ్జ గూడెం, అనంతగిరి, పాలవరం,పాలవరంతండా, చనుపల్లి, గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు చెప్పి ప్రతిఒక్కళ్లను కొనుక్కొని కాంగ్రెస్ చెంత చేర్చుకున్నారన్నారు.వెళ్లిన వారి వల్ల ఒరిగిందేమీ లేదని తెలిపారు. పేదరికంలో పుట్టి ప్రతి గ్రామం మా గ్రామంగా భావించి గ్రామంలో అభివృద్ధి చేశానన్నారు.డ్రయినేజీకాల్వలు, సీసీరోడ్లు, కల్యాణలక్ష్మీ పథకాలు, సీఎంఆర్ఎఫ్‌లను నా ఆడపడుచులుగా,అన్నదమ్ములుగా భావించి ప్రతి ఒక్కరికి అందించానన్నారు.ఈ ఎన్నికలను తనను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు గింజుపల్లి రమేశ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... సేవకుడిగా పనిచేస్తా

- యువతకు ఉపాధికల్పనే లక్ష్యంగా రాబోయే పాలన
- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

యువతకు ఉపాధికల్పనే లక్ష్యంగా సూర్యాపేటలో రాబోయే పాలన ఉండబోతుందని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక కుడకుడ గ్రామంలో అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశానికి అనంతరం దీ సూర్యాపేట కార్పెంటర్స్ నూతన కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు పర్యాయాలు సూర్యాపేట ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామన్నారు.కారు గుర్తుకు వేసిన ఓటు సూర్యాపేటలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిందన్నారు.పేటలో పారిశ్రామిక హబ్‌ను నెలకొల్పడమే తన భవిష్యత్ లక్ష్యమన్నారు.ఐటీ



పరిశ్రమను మూడు వేలకు విస్తరించాలనేదే నా సంకల్పమన్నారు.కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ గెలుపొందడం అంటే తోడేళ్ళ మంద గొర్రె పిల్లలపై పడడమేన్నారు.కారు గుర్తుకు ఓటేసీ తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు.అనంతరం సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు.

పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులూ పూర్తి చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సెక్టార్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం 94- భువనగిరి, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు విధులు, బాధ్యతలపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెక్టార్ల వారిగా పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీ పిన్ సాకెట్ల ఏర్పాటు, ఫాన్స్, టాయ్లెట్స్, ఫర్నీచర్, టెంట్‌ల ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్లలో నెంబరు, నియోజక వర్గం నెంబరు సూచిస్తూ పెయింటింగ్ పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పెయింటింగ్ పూర్తి చేయించాలని ఆదేశించారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు 12 డి ఫారముల పంపిణీ చేయడం జరుగుతున్నందున ఇంకా అందని వారు ఉంటే గుర్తించి ఉంటే వెంటనే పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై, ఇవిఎం యంత్రాలపై, సీలింగ్ చేసే విధానంపై, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్పై, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సందర్శించినప్పుడు చేపట్టిన ఏర్పాట్లపై వారిపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.



'భారీ మెజార్టీతో పిల్లి రామరాజు గెలుపు'

- ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగిరాము

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పిల్లి రామరాజు యాదవ్ ప్రజలందరి ఆశీస్సులతో బంపర్ మెజార్టీతో గెలవబోతున్నారని అతని సోదరుడుపిల్లి కృష్ణంరాజు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ రెండవ సెట్టు ఏ, బీ ఫామ్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేసి మాట్లాడారు. నల్గొండ జిల్లా గడ్డపైన మొట్టమొదటిసారిగా సింహం గుర్తుతో జండా ఎగరవేస్తూ భారీ విజయంతో రానున్న ఎన్నికలలో కచ్చితంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ కృష్ణంరాజు యాదవ్, మధు, జేఏసీ జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఏఐఎఫ్ బి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జలీల్, యువజన సంఘం నాయకులు సోములు, మధు, అజీజ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-డిండి



మండల పరిధిలోని బురాన్పూర్ తండాలో సర్పంచ్ కె. రాజు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల వల్ల విసిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం గణేష్ ఎం మల్లేష్ కే రాములు ఎం శ్రీనివాస్ కే రాజ్య సరియా లక్య తొక్క పట్టు ఇంకా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు

బీఆర్ఎస్ హయాంలోనే తండాల అభివృద్ధి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాయంలోనే తండాల అభివృద్ధి చెందాయని ఎబిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బాబురావు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల గిరిజ ముఖ్యనాయకుల సమావేశం లో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను పంచాయతీలుగా మార్చారని తెలిపారు. తండా లను పంచాయతీలుగా మార్చడంతో మన తండాలో మన రాజ్యం కల సాకారమైందన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారు అన్నారు. దీనిలో బాగంగా నెల్లికల్ లిఫ్ట్ కల సహకారం కాబోతోంది అన్నారు. ప్రతి గ్రామానికి రు .20లక్షల ,మున్సిపాల్టిలకు కోటి రూ స్పెషల్ డౌలప్ మెంట్ ఫండ్స్, నియోజకవర్గ అభివృద్ధి నిదులతో ఎమ్మెల్యే నోముల భగత్ నియోజకవర్గంలో ని ప్రతి గ్రామం, ప్రతీ తండా,మున్సిపాలిటీలను అభివృద్ధి చేశారు అన్నారు. ప్రతి ఒక్క గిరిజన నాయకుడు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్,మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సర్పంచ్లు రాంసింగ్, చందునాయక్, నాయకులు దూప్‌సింగ్ ,రమేష్, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

వేముల వీరేశం గెలుపు కోరుతూ శివ దీక్ష

నవతెలంగాణ-నార్కట్ పల్లి



వేముల వీరేశం భారీ మేజర్టీతో గెలుపు కోరుతూ మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనస ఏడుకొండలు సోమవారం నుండి ఎలక్షన్ ఫలితాలు వచ్చే వరకు శివుడి దీక్ష మాలాధారణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ గ్రామ సర్పంచ్ నూకల శంకర్ మాజీ చెర్వుగట్టు ధర్మకర్త గడ్డం పశుపతి గొల్లసంఘం చెర్మన్ లిపల్లగొర్ల లింగయ్య పెద్దగొల్ల మేడబోయిన ఐలయ్య ఇట్టబోయిన మహేష్ పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థిగా మేడి ప్రియదర్శిని నామినేషన్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా మేడి ప్రియదర్శిని సోమవారం నకిరేకల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ కు అందజేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన తాటిపాముల రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్ సోమవారం రమేష్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ శంకర్ గౌడ్, ఎండి యూసుఫ్, నరసింహ, నాగరాజు, నేతల యాదగిరి, వంటేపాక సతీష్, చనగాని రాజశేఖర్, దైద సురేష్, చనగాని నాగరాజు,శ్రీను, మహేష్, జానీ, గిరి పాల్గొన్నారు.

సాగర్‌లో బీఆర్ఎస్ బలమెంత ?

- ఈసారి బీఆర్ఎస్ గెలుపు కష్టమే అంటున్న సర్వేలు
- ఆ ఇద్దరూ ఒక్కటైనా కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు
- నియోజకవర్గంలో కనిపించే అభివృద్ధి అంతా జానారెడ్డి చేసిందే అంటూ చర్చ
- కాంగ్రెస్ హామీలు తిప్పికొట్టాలని బీఆర్ఎస్ ఆలోచన

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ జరుగుతున్నా.. అసలు పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే వుండే అవకాశం ఉంది. కానీ ఈసారి బీఆర్ఎస్ బలం అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 23 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే ఆయా పార్టీలు తమ అభ్యర్థుల ఖరారు చేశాయి. అందులో నాగార్జున సాగర్ నుంచి బీఆర్ఎస్ నుంచి నోముల భగత్, కాంగ్రెస్ నుంచి కుందూరు జయవీర్ రెడ్డి, బీజెపి నుంచి కంకణాల వివేధిత రెడ్డిలు బరిలో వున్నారు. దాంతో ఇప్పటి నుంచే ప్రచార పర్వం కొనసాగించాలని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే సాగర్లో ఎం ఏల్ సీ కోటి రెడ్డి, భగత్ వర్గం ఒక్కటైనా కాంగ్రెస్ లోకి వలసలు సాగుతూనే వున్నాయి. సిట్టింగ్‌లకు వ్యతిరేకంగా అసమ్మతి నేతలు సమావేశాలు నిర్వహిస్తూ కులాల వారిగా సమావేశాలు నిర్వహించారు. గత కొద్దీ రోజులు క్రితం గుర్రంపోడులో చాలా మంది బిఆర్ఎస్ లో చేరారు. దీంతో సాగర్లో ఎవరికీ వారే యమునా తీరి అనే భావన స్పష్టంగా కనబడుతుంది. ఈసారి గులాబీ జెండా ఎగిరేలా కనిపించని పరిస్థితి నేలకొందని చర్చి జరుగుతుంది. అయితే ఎన్నికల సమయానికి అన్నీ సర్దుబాటు అవుతాయని భగత్ వర్గం భావిస్తున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో నోముల భగత్ ఓడిపోతారని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయవీర్ గెలువు ఖాయమని సర్వేలు చెప్తున్నాయి. కానీ ఎంఎల్ఏ నోములు భగత్ అన్ని వర్గాల ప్రజలను కలుపు కొని పోవడం లేదని వాదన ప్రజల్లోకి వెళ్ళినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ పథకాల చెక్కులు పంపిణి చేయడం, పలకరింపులు, తప్ప ఎలాంటి అభివృద్ధి లేదని నియోజకవర్గం ప్రజల్లో చర్చనీయాంశమైంది

గత ఐదేళ్లుగా జరగని అభివృద్ధి

దళిత బందులో, బీసీబందులో,హాలియా, నిడమానూరు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఎంపిక, మార్కెట్ డైరెక్టర్ల, ఎంపిక విషయం లో గృహలక్ష్మి, మునిసిపాలిటి, నందికొండ మునిసిపాలిటీలలో సీసీ రోడ్ల నిర్మాణాలలో అధికార నాయకులు కమిషన్లు తీసుకున్నారని అంతే కాక నకిరేకల్ నాగార్జున సాగర్ హైవే రోడ్డు నిర్మాణం లో పలు అక్రమాలు, జరిగాయని నియోజకవర్గం ప్రజల్లో చర్చ జరుగుతుంది. 2018 లోనే నెల్లికల్ లిఫ్ట్ కంప్లీట్ చేస్తాము అని కుర్చీ వేసి కూర్చుని పని చేస్తా అన్నారు. అక్కడ కుర్చీ లేదు మనిషి లేరని చర్చించు కుంటున్నారు.నెల్లికల్ లిఫ్టుకు దారి చూపించిన నేత జనారెడ్డి అన్న ఆవిషయం తెలుసుకుంటే బాగుండేదని కాంగ్రెస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.అది కాకుండ ఎంఎల్ ఏ నిధులు నుంచి నియోజకవర్గం లో ఒక్క అభివృద్ధి పనులు జరుగలేదని, ప్రజలు చర్చించు కుంటున్నారు.

జానారెడ్డి చేసిన అభివృద్ధి పనులు

జానారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి స్కూలు,సంక్షేమ హాస్టల్లు, జవహర్ నవోదయ విద్యాలయం,కట్టించారని,కరెంటు,ఆర్ అండ్ బి రోడ్లు,ప్రతి గ్రామ పంచాయతీకి సీసీ రోడ్లు,లింకు రోడ్లు,పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రతి నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ, అంబులెన్స్ సేవలు,సబ్ స్టేషన్ల ఏర్పాటు ఇవన్నీ చేసింది జానారెడ్డి అని ప్రజలు చర్చించు కుంటున్నారు. అదే విదంగా నియోజకవర్గం లోని ఎడమ కాలువ పై 42 లిఫ్ట్ లు ఏర్పాటు చేశారని చర్చి జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం చేశారని దాని ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీళ్ల, తాగునీళ్ల అందిచలేదా అని కాంగ్రెస్ బిఆర్ఎస్ ను ప్రశ్నింస్తుంది.ఒకేసారీ లక్ష రూపాయల రుణ మాఫి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అవి మీరు తెలుసు కోవాలని చెపుతున్నారు.కాంగ్రెస్ హయం లో విద్య, ఉద్యోగం కల్పించ లేదా గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు చెపుతున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరోసారి ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రచారంలో ముందుకు ఫోనున్నారు. బీఆర్ఎస్ 10దేళ్లుగా ఏమి చేసిందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండు చేస్తున్నారు. నియోజకవర్గం లో వేలాది ఇండ్లు కాంగ్రెస్ ఇవ్వలేదా అడగండి ప్రజలే చెబుతారంటు,ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేసి తాగునీటిని అందించింది ఎవరో ప్రజలకు తెలుసనీ కాంగ్రెస్ వర్గాలు భావి స్తున్నాయి. రైతులకు సబ్సిడీలో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, ఆరోగ్య శ్రీ, ఫీజ్ రియాంబర్స్ మెంట్,ఉద్యోగాలు కల్పించిన ఘనత ఎవరిదీ అనేది ప్రజల్లో చర్చించు కుంటున్నారని,అలాగే ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ది కాదా అని ఆ పార్టీ ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ వచ్చి పదేళ్ల అవుతున్న కొత్త రేషన్ కార్డులు ఇప్పటి వరకు ఇవ్వలేదని, గతం లో రేషన్ ద్వారా 9 రకాల నిత్యావసర వస్తువులు, ఇచ్చేది ఇప్పుపు బియ్యం మాత్రమే బిఆర్ఎస్ ఇస్తుందని కొత్త రేషన్ కార్డులు ఇప్పటి ఇవ్వలేదు కానీ సన్న బియ్యం ఇష్టమంటున్నారు. ఈ పదేళ్ల నుంచి ఎందుకు ఇవ్వలేదని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ ఆరా...

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం లో దూకుడు పెంచింది.ప్రజలను ఆకర్షించడమే లక్ష్యంగా విరివిగా హామీలు ఇవ్వడమే కాకుండా ఇటీవల వరుసగా డిక్లరేషన్లు విడుదల చేస్తోంది. కాంగ్రెస్ విజయభేరి సభలోనూ ఏఐసిసి అధ్యరాలు సోనియా గాంధీ ఆరు కీలక వాగ్దానాలు చేసింది. మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళలకు ప్రతి నెల 2,500 లు, గ్యాస్ సిలెండర్ 500 లు, మహిళలకు ఆర్టిసి లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి యేటా రైతులకు 15,000 లు, కౌలు రైతులకు 12,000 లు,వరి పంటకు క్వింటాకు 500లు బోనస్, గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా ఇల్లు లేనివారికి స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు, ఉద్యమ కారులకు 250 చదరపు గజాలా స్థలం, యువత కోసం విద్యార్థులకు 500000 లు, ప్రతి మండలం లో ఇంటరనేషనల్ స్కూల్, చేయూత పథకం కింద 4000 లు పింఛను, పది లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా కింద ఇస్తామని ప్రకటించారు.అయితే ఈ ఎన్నికల హామీలపై ఇటు ప్రజలతోపాటు,అటు బీఆర్ఎస్ వర్గాల్లోనూ తీవ్ర చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీవి అలవికాని హామీలని బీఆర్ఎస్ వర్గాలు పైకి కొట్టిపారేస్తున్నప్పటికీ,ఆయా హామీలు తమకు ఏమైనా నష్టం చేస్తాయా ? అని పార్టీ శ్రేణులు అంతర్గతంగా మల్లగుల్లాలు పడుతున్నాయి.

కాంగ్రెస్ పథకాలు ఇంటింటికి..

అధికారం లోకి వచ్చిన ఏడాది లోపే లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పిస్తామని గిరిజన చైతన్య యాత్ర లో,ఇప్పుడు ఎన్నికలు ప్రచారం లో కాంగ్రెస్ పథకాలు జనారెడ్డి, అయన తనయుడు జయవీర్ రెడ్డి, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. దాంతో కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. కాంగ్రెస్ గర్జన సభలోఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ ఇచ్చిన ఆరు డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పారు.అంతే గాక తెలంగాణ ఏర్పాటుచెప్పాము అలాగే చేశాము. ఈ హామీలు ఇచ్చాము తప్పకుండా కుండా అమలు చేస్తామని చెప్పారు.గతంలో ఇచ్చిన హామీలు అమలు చేశామని ఇప్పుడు కూడాఇచ్చిన హామీలు తప్పకుండ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజల ముందుకు వెళు న్నారు.దాంతో నియోజకవర్గం ప్రజల్లో కాంగ్రెస్ హామీలపై చర్చి జరుగుతుంది.ఈ నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు ఈసారి జరిగే ఎన్నికలో ఎవరికీ పట్టం కట్టానున్నారో, ఎవరు జెండా పాతనున్నారో, ఎవరు పీఠాన్ని అధిష్టించనున్నారో దిశంబర్ 03 ఎన్నికల ఫలితాల తరువాత తెలుస్తుంది.ఏది ఏమైనా ఈసారి ఎన్నికల రణరంగం విమర్శలు, హామీలు మధ్య రసవత్తరంగా జరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజలు చర్చించు కుంటున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన 100మంది బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొండమల్లేపల్లి మండలం గౌరికుంట తండా, కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, హనుమంతు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మారుపాకుల సురేష్ గౌడ్, పసునూరి యుగేందర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దాస్రు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ దీప్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి డిండి ఉప సర్పంచ్

నవతెలంగాణ-డిండి



డిండి ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, వంగాల లక్ష్మా రెడ్డి, కొంపల్లి వేణు గోపాల్, మైనారిటీ యువకులు, బేడ బుడగ జంగాలతోపాటు 150 మంది కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలూనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, ప్రతాప్ నగర్ సర్పంచ్ లక్ష్మీ తిరుపతి, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొల వెంకటేష్ పాల్గొన్నారు.

హస్తం..ప్రజల నేస్తం..



● పేదలకు అభయ హస్తం... కుంభం

నవ తెలంగాణ -భువనగిరిరూరల్

హస్తం, మా నేస్తం అంటూ, ప్రజా సంక్షేమం సాధ్యమంటూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డును గ్రామ గ్రామాన ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు.

కాంగ్రెస్ గ్యారంటీ కార్డు పై విస్తృత ప్రచారం...

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,



రాహుల్ గాంధీ నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క సారధ్యంలో గ్యారెంటీ కార్డు పై విస్తృత ప్రచారం గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు .

హస్తంతోనే అభివృద్ధి సాధ్యం...

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, హస్తం అంటేనే పేదలకు నేస్తమని, మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇవ్వనున్నట్లు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందించడం తో పాటుగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. రెండవ గ్యారంటీ పథకమైన రైతు భరోసా పథకంలో రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, వరి పంటకు 500 రూపాయల బోనస్, మూడవ గ్యారెంటీ బ్రతకమైన గృహజ్యోతిలో ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారు. నాలుగవ గ్యారంటీ పథకమైన ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇవ్వడంతో పాటుగా ఐదు లక్షలతో ఇల్లు కట్టించనున్నట్లు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించనున్నారు. ఐదవ పథకం అయిన యువకులకు యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డును అందించనున్నట్లు, పేదవారికి విజయనందించేందుకు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు, ఆరవ పథకమైన చేయూత పథకంలో నెలకు 4000 రూపాయలకు పెన్షన్, పది లక్షల రూపాయలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు...

కుంభం అనిల్ కుమార్ రెడ్డి గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసే జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు, ముఖ్యంగా పేదలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆర్థిక సహకారాన్ని నిత్యవసర సరుకులను అందించినట్లు తెలిపారు.

కరోనా సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచినట్లు, కరోనా సమయంలో పేదలకు వైద్యం అందించేందుకు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో పాటుగా సిలిండర్ ఏర్పాటు చేసి, ఉచితంగా పంపిణీ చేశారు. కరోనా బాధ్యత కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశామన్నారు. నిత్యవసర సరుకులను అందించడంతోపాటుగా వారికి వైద్య సామాగ్రి అనగా కరోనా కిట్టులు, మాస్కులు అందించినట్లు తెలిపారు.

విద్యార్థులకు చేయూత...


జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు తల్లిదండ్రులు లేనివారికి నిరుపేదలకు తన వంతు సహకారంగా విద్యను అందించేందుకు కృషి చేశానని, ప్రభుత్వ పాఠశాలలో పెన్ను, పెన్సిల్స్ అందజేస్తూ,

కరోనాకాలంలో చనిపోయిన బాధితులకు తన వంతు సహకారంగా 50వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించినట్లు తెలిపారు.

ఎయిమ్స్ కోసం పాదయాత్ర...

య ా దా ద్రి భువనగిరి జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీబీనగర్ నుంచి యాదగిరిగుట్ట దేవస్థానం పాదాల వరకు పాదయాత్ర , ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఎయిమ్స్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు.

సాగు, తాగునీటి కోసం పోరాటం....



యాదాద్రి భువనగిరి జిల్లాకు సాగు, త్రాగునీటి కోసం యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించనని,. చిన్న నీటి కాలువైన బునాది గాని కాలువ, పిల్లయి పెల్లి, బోల్లేపల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వ కాలువల కోసం పోరాటాలలో పాల్గొన్నాం.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ప్రజలతో పోరాటాలు నిర్వహిస్తుంది. వారికి నష్టపరిహారం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తిమ్మాపురం, లప్పా నాయక్ తండ బాధితులకు అండగా అనేక కార్యక్రమాలు, పోరాటాలు చేసినట్లు,నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసినట్లు తెలిపారు.త్రిబుల్ ఆర్ బాధితులకు అండగా నిలిచి, మద్దతు తెలిపారు.

ఏ ఒక్క హామీని అమలు చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం...

బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అని చెప్పి దళితులను దగా చేసి, దళితులకు మూడెకరాల భూమి అంటూ మరొకసారి, దళిత బంధు పేరుతో మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. పేదలకు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి, ఏ ఒక్కరికి కూడా ఇండ్లు పంపిణీ చేసిన దాఖలాలు లేవు అన్నారు. భువనగిరిలో 5వేలకు పైగా లబ్ధిదారులు ఉంటే కేవలం 400 ఇండ్లను లాటరీ తీసి నామమాత్రంగా అధికార పార్టీకి కేటాయించాలని విమర్శించారు. ధరణి పేరుతో ప్రభుత్వ భూములను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, కౌలు రైతులకు నష్టం చేకూర్చాలని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేనివిధంగా 9 సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డును కానీ పెన్షన్ కానీ నూతనంగా ఇచ్చే పరిస్థితి లేదన్నారు.

కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి సాధ్యం...

కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిందని అనేక త్యాగాలు చేసిందని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటుగా 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, గతంలోని 108, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో పేదలకు అండగా నిలిచిందన్నారు.

ప్రజా సమస్యల పట్ల అభ్యర్థుల వైఖరిని స్పష్టం చేయాలి

● ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంతోపాటు, ఆలేరు మండలం, రాజపేట, గుండాల, మోటకొండూర్ తదితర ప్రాంతాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పట్ల ముఖ్యంగా, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ప్రస్తుత అసెంబ్లీ



ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు తమ స్పష్టమైన వైఖరిని ప్రజల ముందు ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఆలేరులో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా పోరాట కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం, మొరిగాడి చంద్రశేఖర్ ,ఆర్ జనార్ధన్, కేమిడీ ఉప్పలయ్య, ఎండి సలీం, గ్యార నరేష్, పంగ రవి,తుంగ కుమార్ మాట్లాడుతూ, ఆలేరు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని గత మూడు సంవత్సరాల క్రితం ఆలేరు అభివృద్ధి చెందాలంటే ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తేనే తప్ప మరొక మార్గం లేదన్నారు. రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణం,ఆలేరును వంద పడకల ఆసుపత్రి గా తీర్చిదిద్దడం,ఆలేరు పెద్ద వాగు పై బ్రిడ్జీ నిర్మాణం, రాజా పేట లో జూనియర్ కళాశాల ఏర్పాటు, రఘునాథ పురం ను ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయడం,ఆలేరు కు సాగు, త్రాగు నీరు ప్రాజెక్ట్ లు,తదితర సమస్యల పై తమ స్పష్టమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు గడ్డం మంకయ్య,నమిలే అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం లోని రాజపేట మండలం సింగారం ,జాల నర్సాపురం ,బొమ్మలరామవరం మండలం యావపూర్ తండా గ్రామాల నుండి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సోమవారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో



చేరారు. ఈ సందర్భంగా వారికి మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిరావత్ శీను,మడిగే నరసింహ ,ఎం శంకర్ ,గూదే బాల నరసయ్య ,మోతిరాం ,కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి , సట్టు తిరుమలేష్ పాల్గొనగాపార్టీలో చేరిన వారిలో కొండం ప్రభాకర్ రెడ్డి, గుర్రాల పెద బాలయ్య, గుర్రాల చిన్న బాలయ్య మసిరెడ్డి బాల్రెడ్డి ,ద్యాప నర్సింలు నారాయణ ,నర్సింహులు ,మాడోత్ రాజు ,మాడోత్ రమేష్ ,ఇంతపు రామిరెడ్డి ,ధర్మ వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

'కాంగ్రెస్‌ను గెలిపించండి'

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

రాష్ట్రంలో ప్రజల బాధలు తొలగాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని ఆపార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామాలలోని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలలో సామాన్య మానవుడు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు తీసుకొచ్చి ప్రతి సామాన్య మానవుని కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న వలసలు కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రభావం కొనసాగుతూనే ఉంది ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు సోమవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వెంకటేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, హరిశంకర్ గౌడ్, రాముత్యం గౌడ్, అమనకంటి వెంకటేష్, మల్లేష్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేశం యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సామ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు .

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి అర్‌వి.కర్ణన్, ఎస్పీఅపూర్వ రావు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పల పల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలోలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్, జిల్లా ఎస్పి.అపూర్వ రావు కలసి పరిశీలించారు. ఆరునియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల గదులను, ఈవియం లు భద్ర పరిచే స్ట్రాంగ్ రూం లను పరిశిలించి అధికారులకు భద్రతా పరంగా తీసుకోవలసిన చర్యల పై సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూం ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని,కౌంటింగ్ సెంటర్ లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది ని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఎస్ఈ.తిరుపతయ్య,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు,ఇతర అధికారులు ఉన్నారు.

బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కళ్లెం స్వాతి

నవతెలంగాణ -యాదగిరి గుట్ట

బీఆర్ఎస్ మహిళా విభాగం యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కళ్లెం స్వాతిని నియమించినట్లు డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కోన్నారు. కేసీఆర్ కిట్టు నుంచి కల్యాణలక్ష్మీ, సౌభాగ్య లక్ష్మీ వంటి పథకాలను తీసుకువచ్చి మహిళలను ఆదుకుంటున్నారని పేర్కోన్నారు. కళ్లెం స్వాతి గత కొంత కాలంగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన విప్ గొంగిడి సునిత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్ష, జనరల్ సెక్రటరీ పెలిమెల్లి శ్రీధర్, పాపట్ల నరహరి, పట్టణ అధ్యక్షురాలు అన్నందాసు సుజాతలకు కళ్లెం స్వాతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్ళపల్లి నాగరాజు, ఆవుల మమతసాయి, యూత్ పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, ఆరె శివ పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్య ప్రచారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మండల పరిధిలోనికొండపాకగూడెం లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి. బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు నామినేషన్ వేయనున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపినయిర్, నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం నామినేషన్ వేస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు పట్టణంలోని వీటి కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారని వెల్లడించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు.

రామ్‌రెడ్డికి నివాళులర్పించిన ఎంపీ కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్గొండ మండలం కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రామిరెడ్డి మృతి చెందగా ఆయన పార్థివ దేహాన్ని సోమవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, చెన్నారం సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎఫ్‌బీ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కనగల్ మండలం బొమ్మపెల్లి గ్రామం నుండి 80 మంది వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, తమ పార్టీలను వీడి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ వారిని సాదరంగా ఆహ్వానించారు.

ఆమ్‌ఆద్మీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆమ్ ఆద్మీ పార్టీ కి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఉప్పుతల్లా మహేష్ సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని వాట్సప్ ద్వారా పంపించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆమ్ ఆద్మీ పార్టీలో మండల అధ్యక్షుడు స్థాయి నుండి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగారు.కొన్ని అనివార్య వ్యక్తిగత కారణాల దృశ్య ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత పది సంవత్సరాల నుండి పార్టీలో సహకరించిన పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా రాజీనామ ను ఆమోదించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ బీ ఆర్ఎస్ మండలాధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ సమక్షంలో బీజేపీ నాయకుడు రామస్వామి యశ్వంత్ రెడ్డి సోమవారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలువర్తి యాదగిరి,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈడ్డుల మస్తాన్ బాబు,రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు బోయిని లింగస్వామి,రామలింగేశ్వర స్వామి చైర్మన్ సుంకరి సత్యనారాయణ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మహంకాళి పృధ్వి,యూత్ అధ్యక్షులు సాగర్ల నరసింహ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని ఎం తుర్కపల్లి, టేకులసోమవారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలవాలని స్థానిక నాయకులు సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ స్థానిక నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి,గుండు శేఖర్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి,సోలిపురం సాగర్ రెడ్డి,చేగురి భారతమ్మ గోపాల్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-రాజపేట

యాదగిరిగుట్ట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి. పద్మావతి సోమవారం మాసాయిపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్ల రికార్డులను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు.కార్యక్రమంలో ఏఈ.ఓ ప్రణయ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

మునుగోడులో ఖాళీ అవుతున్న కారు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో కారు ది జోరు ఉండే కానీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సొంత పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడే వారి ఓటమికి దారి తీయనుందా అనే చర్చ నడుస్తోంది. ఉప ఎన్నిక జరిగి సంవత్సరం కాకముందుకే ఆ ఎమ్మెల్యే పై ఎందుకు ఈ తిరుగుబాటు మొదలైంది అనే గుసగుసలు మొదలయ్యాయి. సొంత పార్టీ ప్రజాప్రతినిధులపై , నాయకులకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే వారిపైనే అవిశ్వాసాల తీర్మానాలు పెట్టించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, ముఖ్య కార్యకర్తలు కారు దిగి కాంగ్రెసులోకి వెళ్తున్నారు. రాష్ట్రంలోనే రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పోటీ ఇవ్వాలంటేనే ప్రత్యర్థులకు గుబులు ఉంటుంది. అలాంటి వ్యక్తి పై బలంగా ఢీకొనాలంటే అందరిని కలుపుకో పోవాల్సిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆ ప్రయత్నం చేయడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. కూసుకుంట్లపై సొంత పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు తిరుగుబాటు చేయడం మునుగోడు నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది. ఎమ్మెల్యేగా గెలుపొందిన కూసుకుంట్ల చేసిన అక్రమాలను, కబ్జాలను బయట పెడతామని సొంత చేసిన వాక్యాలు చర్చనీయంగా మారాయి. ఇప్పటికైనా కూసుకుంట్ల మేలుకో పోతే ఓటమిపాలు కావడం ఖాయమని గుసగుసలు వినిపిస్తున్నాయి. కూసుకుంట్ల తీరులో మార్పు వస్తుందా రాజీనామా చేసిన నాయకులు అడుగు ఎటువైపు వేస్తారో అనే చర్చ మొదలైంది .

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నాయకులు

తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నాంపల్లి జెడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మునుగోడు జడ్పీటీసీ నారబోయిన స్వరూప రవి ముదిరాజ్,నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి , నాంపల్లి వైసీపీ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న, ఎంపీటీసీ సభ్యులు,వార్డు సభ్యులు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీక్

ప్రజల మనసు బీఆర్ఎస్ వైపే: చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

మునుగోడు, ఖమ్మం, నల్గొండ నుండి ఎన్ని వేల కోట్లు వచ్చినా నియోజకవర్గ ప్రజల మనసు చిరుమర్తి వైపే ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణానికి చెందిన ముద్దం బాలరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులకు చెందిన సుమారు 500 మంది రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.135 కోట్లతో నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేశానని, వీరేశం తన ఐదేళ్ల కాలంలో ఐదు కోట్లు కూడా పట్టణానికి తీసుకురాలేకపోయాడన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ని గెలిపిస్తాయన్నారు. నకిరేకల్ ప్రజలు ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. డిసెంబర్ 3 న జరిగే ఎన్నికల్లో నకిరేకల్ గడ్డమీద బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో ముద్దం బాలరాజు, ఆనుములపురి శ్యామ్ ప్రసాద్, చింతకాయల ప్రవీణ్, నల్లగొండ రమాకాంత్, గుండగొని నాగరాజు, దిండుగుల లింగయ్య, ఆమారాజుల శంకర్, కల్లేపల్లి శ్రీకాంత్, ముద్దం రాంబాబు, ముద్దం వెంకన్న, దిండుగుల వెంకన్న, బిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను,నవీన్, సైదులు, ముద్దం బాలమ్మ,లక్ష్మమ్మ ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి నాయకులు కొండ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సౌభాగ్యలక్ష్మి పథకంతో పేద మహిళలకు భరోసా

ఎమ్మెల్యే సతీమణి శామల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సతీమణి రమావత్ శామల అన్నారు.సోమవారం పట్టణంలోని 2,10వ వార్డులలో ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ ,వైస్ చైర్మన్ రహాత్ అలీ,నీల రవి,కౌన్సిలర్ పల్లెపు మల్లీశ్వరిఅశోక్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,పొట్ట మురళి,కౌన్సిలర్లు చెన్నయ్య,మూడవత్ జయప్రకాష్ నారాయణ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ నంది బిక్షంకు పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ నంది బిక్షం మాతృమూర్తి నంది లక్ష్మమ్మ (93)ఆదివారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శాగం రాఘవరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పగడాల సైదులు యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఏఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్, పసుపు లేటి కృష్ణ, బుర్రిరాంరెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ ఆమే పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకి తమ సానుభూతి తెలియజేశారు. దహన సంస్కారాలకు తక్షణ ఖర్చుల నిమిత్తం శాగం రాఘవ రెడ్డి రు.10వేలు, పగడాల సైదులు యాదవ్ రు.10వేలు, పసుపులేటి కృష్ణ రు.5వేలు ఆర్థిక సాహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో పాతనబోయిన భాస్కర్, చింతల రామంజి, నాగేండ్ల బ్రహ్మం, వల్లపు బ్రహ్మం, సురేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం 2006-07 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2006-07లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ ఏకమై తమ చిన్ననాటి ఆత్మీయ అనుబంధాలను నెమరు వేసుకోవడానికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా దామెర శ్రీనివాస్, సత్యనారాయణ ,రఘుపతి, షరీఫ్, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

' అభివృద్ధి చేస్తున్నామని మాయ చేస్తున్నారు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంని, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి. సునీత అభివృద్ధి చేస్తున్నానంటూ, ప్రజలను మాయమాటలు చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బీర్ల అనిత అన్నారు. ఆలేరు లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్లా. ఐలయ గెలుపుకోసం ఆయన సతీమణి బీర్ల అనిత జంగాల కాలనీ 4 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిన అశ్విన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామపంచాయతీ మూడో వార్డు సభ్యుడు కంచర్ల అశ్విన్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కంచర్ల అశ్విన్ రెడ్డి తో పాటు 30 మంది యువకులు పార్టీలోకి చేరారు. చేరిన వారిలో చంద్రశేఖర్, దాస్, ప్రవీణ్, లింగస్వామి, మధుసూదన్, విజయ్, మల్లారెడ్డి, సాయి, వెంకట్ ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజుగౌడ్ వార్డు మెంబర్లు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,ఈడ్డుల విజయ్ కుమార్, గంగాధర్ గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి మల్లారెడ్డి,మహేష్ ఉన్నారు.